మహిళాభ్యున్నతికి 'ఆసరా'

- మహిళా సంఘాలకు రూ.4.51కోట్లు చెక్కు పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, సమన్వయకర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



పుట్లూరులో 'ఆసరా' చెక్కు అందజేస్తున్న పైలా నరసింహయ్య, వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి



బీకేఎస్‌లో సంఘాల సభ్యులకు చెక్కును అందజేస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: మహిళాభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత జగనన్నకే దక్కుతుందని నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. 2014 ఎన్నికలకు ముందు తాము గెలిస్తే డ్వాక్రా రుణాలు మాఫీ, బ్యాంకులో ఉన్న బంగారు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన అనంతరం మోసం చేశాడన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను అందరికీ అందించే పేదల జగనన్న ప్రభుత్వం కావాలా..? పెద్దలు, పెత్తందార్లు, జన్మభూమి కమిటీలకు అండగా ఉండి దోచుకునే ప్రభుత్వం కావాలా..? అని ఆలోచించి ఓటు వేయాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాల లబ్ధిని జగనన్న 125 సార్లు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమచేశారన్నారు. ఆయన కోసం ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు నొక్కాలన్నారు. మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బి.సునీతమ్మ మాట్లాడుతూ విద్య, వైద్యం రంగాల్లో జగనన్న తీసుకొచ్చిన మార్పు వల్ల మనకు మేలు జరుగుతోందన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లుట్ల సర్పంచ్ లక్ష్మీదేవి ప్రసంగం ఆకట్టుకుంది. అనంతరం రూ.4.51కోట్ల మెగా చెక్‌ను మహిళా సంఘాల సభ్యులకు నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మెన్ మూలి వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వరావు, తహసీల్దార్ మల్లికార్జునస్వామి, ఎంపీడీఓ దస్తగిరి, ఏపీఎం వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులను చేయడమే సీఎం జగన్ లక్ష్యం

బుక్కరాయసముద్రం: మహిళలను లక్షాధికారులను చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని సమన్వయకర్త వీరాంజనేయులు, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా సంబరాల కార్యక్రమంలో వారు మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. ప్రతి మహిళనూ లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళలు ఇబ్బందులు పాలయ్యారన్నారు. బీకేఎస్‌లో 1,044 సంఘాలకు సంబంధించి 10,482 మంది సభ్యులకు రూ.9.42 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటివరకూ నాలుగు విడతల్లో రూ.37.67 కోట్లు మహిళా సంఘాలకు జమ అయ్యాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచ్ పార్వతి, ఎంపీడీఓ శోభారాణి, ఏపీఎం మద్దిలేటి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు ఆలూరు రమణారెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, ఐకేపీ సీసీ నారాయణస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వరదాయపల్లిలో ప్రచారం



ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: మండలంలోని వరదాయపల్లిలో గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచు వెంకటరాముడు, మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



అలంకరణలో లక్ష్మీనారాయణస్వామి

గుంతకల్లు రూరల్: మండలంలోని కసాపురంలో టీపీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గురువారం విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డితోపాటు పట్టణ పురప్రముఖులు స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత పరశురాముడు, భక్తులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

శింగనమల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీధర్ హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాల్లో పేకాట, మట్కా ఆడినా, అక్రమంగా మద్యం విక్రయించినా కేసులు నమోదు చేస్తామన్నారు.

తాడిపత్రి అర్బన్: ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవని అర్బన్ సీఐ మురళీకృష్ణ హెచ్చరించారు. గురువారం రాత్రి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చరు.

భవిష్యత్‌పై ప్రణాళిక అవసరం



జెండా వందనం చేస్తున్న దృశ్యం

గుంతకల్లు: విద్యార్థి దశ నుంచే భవిష్యత్‌పై ప్రణాళిక రూపొందించుకుని ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని రైల్వే హైస్కూల్ భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో బాడెన్ పౌల్, లేడీ బాడెన్ పౌల్ జయంతి సందర్భంగా 167వ థింకింగ్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కాట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బెస్ట్ గైడ్స్, బెస్ట్ స్కాట్స్, బెస్ట్ రేంజర్‌గా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసుదన్‌రావు, స్కాట్స్ డీఓసీలు ఎడ్వర్డ్, విజయకళ, డీటీసీలు హనుమష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

గార్లదిన్నె: మండలంలోని యర్రగుంట్లలో గురువారం ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏటీఎల్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించి ప్రతిభను చాటుకోవాలన్నారు. స్వయంఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య ఘర్షణ



గాయపడిన విద్యార్థి ధనార్జన

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న మహాత్మ జూనియర్ కాలేజీలో గురువారం ఫేర్‌వెల్ డే సందర్భంగా విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. యాజమాన్యం సర్దిజెప్పడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. అనంతరం మోడల్ స్కూల్ వద్ద ఇరు వర్గాల విద్యార్థులు మరోసారి గొడవ పడ్డారు. ఘర్షణలో ఇంటర్ విద్యార్థులు ముగ్గురితో పాటు డిగ్రీ విద్యార్థులు ధనార్జన, యశ్వంత్ గాయపడ్డారు. మూడోసారి కర్నూలు రోడ్డులోని పిండిమిషన్ వద్ద గొడవపడ్డారు. ధనార్జనను మరోసారి చితక బాదారు. పోలీసులకు సమాచారం తెలియడంతో గొడవ పడుతున్న విద్యార్థులను చెదరగొట్టారు. బాధిత విద్యార్థి ధనార్జన సుమారు 20 మంది కొట్టినట్లు ఫిర్యాదు చేశాడని పోలీసులు తెలిపారు.

నేడు 'వలంటర్లకు వందనం'

యల్లనూరు: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వలంటీర్లకు వందన కార్యక్రమం, వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీరరాజు, ఏపీఎం ముత్యాలప్ప గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు.

పామిడి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు పామిడి అర్బన్, రూరల్ గ్రామాలకు సంబంధించి వలంటీర్ల వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుంతకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి హాజరవుతారన్నారు.

సమ్మక్క, సారక్కను దర్శించుకున్న ఎమ్మెల్యే



మొక్కు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన మేడారం సమక్క,సారక్క జాతరలో గురువారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పాల్గొన్నారు. సమ్మక్క–సారక్కలను దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని ఆమె కోరుకున్నారు.

జనం మెచ్చిన సేవకులు వలంటీర్లు



గుంతకల్లు పట్టణానికి చెందిన వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి



పుట్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లను సన్మానిస్తున్న వీరాంజనేయులు, సాంబశివారెడ్డి



బీకేఎస్‌లో వలంటీర్లను సన్మానిస్తున్న వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి

గుంతకల్లుటౌన్: సేవే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న వలంటీర్లు జనం మెచ్చిన సేవకులని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ, మండలంలో పనిచేస్తూ సంక్షేమ పథకాలను చేరవేస్తున్న వలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ప్రజా సేవకులు వలంటీర్లని కొనియాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వాలంటీర్లే జగనన్నకు స్టార్ క్యాంపెనర్లన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రజల ముందుకు వస్తున్న వారికి బుద్ధి చెప్పాలన్నారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలందరి ఆశీర్వాదంతో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, ఎంపీపీ మాధవి, మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య, ఎంపీడీఓ వెంకటరమణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్‌సభ్యులు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

పుట్లూరు: గ్రామ సచివాలయాల్లో వలంటీర్లు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వలంటీర్లను శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బి.సునీతమ్మ, సర్పంచులు ఓబులేసు, మహేశ్వరరెడ్డి, రామాంజనేయులు, నాయకులు, కంచెం శ్రీనివాసులరెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: ప్రభుత్వానికి పేద ప్రజల సంక్షేమానికి వారధులు వలంటీర్లు అని సమన్వయ కర్త వీరాంజనేయులు, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. అనంతరం మండలంలోని అనిల్‌కుమార్‌కు సేవా వజ్ర, మరో ఐదుగురికి సేవా రత్న, 292 మందికి సేవా మిత్ర పురస్కారాలను అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచ్ పార్వతి, ఎంపీడీఓ శోభారాణి, వైస్ ఎంపీపీ రామగోపాల్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు ఆలూరు రమణారెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, సాకే లక్ష్మి నారాయణ, చంద్రమోహన్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైఎస్ జగన్‌తోనే సాధ్యం



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టణంలోని నంద్యాల రోడ్డులో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు కంటే ఐదు రెట్లు అధికంగా జగన్ ఉద్యోగాలు కల్పించారన్నారు. చంద్రబాబు, వైఎస్.జగన్ పాలనలో వ్యత్యాసాలను గమనించేందుకు పట్టణంలోని ఆస్పత్రులను, పాఠశాలల్లోనూ పరిస్థితులను ప్రజలు పరిశీలించి ఆలోచన చేయాలని కోరారు. పేదల అభ్యున్నతి కోసం అసైన్డ్ ల్యాండ్‌పై పూర్తి హక్కులు కల్పిస్తూ చట్టం తీసుకొచ్చి బడుగులను కోటీశ్వరులను చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రబాబుకు ఓటేయ్యమని ఎవరైనా మీ ఇంటికి వస్తే, అధికారంలో ఉన్నపుడు ఏం చేశారో చెప్పాలని ప్రజలందరూ నిలదీయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని చిత్తుగా ఓడించి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆర్సీ ఓబుళరెడ్డి, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మనోజ్, నాయకులు హనుమంతరెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ ఆదరించండి



యాడికి 7వ వార్డులో ప్రజలు పొందిన లబ్ధిని వివరిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని 7వ వార్డులో ఆయన పర్య టించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు భోగాతి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, రామ్మోహన్, సచివాలయాల మండల కన్వీనర్ శివ ప్రసాద్, నాయకులు రాగుల వెంకటరామిరెడ్డి, సాంబశివుడు, చౌదరి, బాలిరెడ్డి, హనుమంతరెడ్డి, మోపిరెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

'యుద్ధానికి సిద్ధం' పాట సీడీ ఆవిష్కరణ



యుద్ధానికి సిద్ధం పాటను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్. చిత్రంలో నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానంతో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి యుద్ధానికి సిద్ధం అనే పాటను రాసి స్వయంగా పాడారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఈ పాట సీడీని ఆవిష్కరించారు. బటన్ నొక్కి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ జగనన్న అంటే మా కుటుంబానికి అపారమైన అభిమానమన్నారు. ఈ అభిమానాన్ని పాట రూపంలో చాటిచెప్పిన కూతురు నైరుతిరెడ్డిని ఆయన అభినందించారు. వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి మాట్లాడుతూ యుద్ధానికి సిద్ధం పాటను జగనన్నకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా సోషల్ మీడియాలో ఈ పాట వైరల్‌గా మారింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, పార్టీ నాయకులు మంజునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్‌యాదవ్, దశరథరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలానా ఆశయాల సాధనకు పాటుపడదాం

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆశయాల సాధనకు పాటుపడుతామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మౌలానా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మౌలానా చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు మైమూన్, నైరుతిరెడ్డి, నాయకులు మంజునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున శాస్త్రి, ప్రవీణ్‌యాదవ్, నూర్‌నిజామి, మౌలా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతి

గుత్తి రూరల్: మండలంలోని బేతాపల్లికి చెందిన పసల నరేష్(24) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు చిన్నలక్ష్మన్న, సుశీల కుమారుడు నరేష్ కడుపునొప్పి భరించలేక ఈ నెల 21న రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని గుత్తి ఆస్పత్రికి, అట్నుంచి అనంతపురం సర్వజనాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ చిన్న ఆంజనేయులు, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గంగరాజు, చంద్ర, హరికృష్ణ, బొలికొండి, సుధాకర్, ఆంజనేయులు,సూరి, పెద్దలాలెప్ప, కట్టప్ప, మల్లయ్యయాదవ్, నారాయణరెడ్డి, లాలునాయక్, కౌన్సిలర్లు ఫరూక్, వరద పాల్గొన్నారు.

నేడు 'ఆసరా' చెక్కు పంపిణీ

యాడికి: మండల కేంద్రంలోని మార్కెట్ వీధిలో ఉన్న మైదానంలో శుక్రవారం ఉదయం 10గంటలకు 'వైఎస్సార్ ఆసరా' ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సావిత్రి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని పొదుపు సంఘాల మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు.

తాడిపత్రిలో రేపు..

తాడిపత్రిటౌన్: పట్టణంలోని వైకేపీ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు 'వైఎస్సార్ ఆసరా' చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీఎం సునీత గురువారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ తెలిపారు. కళాశాలలో సింటెక్ సిస్టం ఇండియా సెనర్జీ టెక్నాలజీస్ ప్రతినిధులు గురువారం క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధనూష, దివ్య, విమల, తేజ ప్రతిభలు కనబరిచి ఉద్యోగాలు సాధించారు. వీరికి ప్రారంభంలోనే రూ.2.5 లక్షల జీతం సీటీసీతో సాంకేతికలపై శిక్షణ ఇస్తారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తోపాటు టీపీఓ రంజిత్‌రెడ్డి అభినందించారు.

జూదరుల అరెస్ట్

గుంతకల్లు రూరల్: దోనిముక్కల రోడ్డు సమీపంలోని వాల్మీకి కల్యాణమండపం వెనక గురువారం పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేశామని రూరల్ ఎస్ఐ సురేష్ తెలిపారు. వారి నుంచి రూ.36,200 స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఎన్నికలకు సిద్ధం చేస్తున్నాం

శింగనమల: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నామని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి శ్రీను వెన్నల అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 2,43,443 మంది ఓటర్లు ఉన్నారన్నారు. తహసీల్దార్లు శోభన్‌బాబు, లోకేశ్వరి, లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్, కారు ఢీ.. తప్పిన ప్రాణాపాయం

తాడిపత్రిటౌన్: మండలంలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో గురువారం ట్రాక్టర్, కారు ఢీ కొన్నాయి. వివరాలు.. వెంకటరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పుల్లారెడ్డి, ఆయన భార్య సరస్వతి, అల్లుడు అమర్‌నాథరెడ్డి, రేవతి తాడిపత్రిలో జరిగే ఓ వివాహ వేడకకు బయలుదేరారు. సజ్జలదిన్నె సమీపంలో తాడిపత్రి వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఓవర్‌టేక్ చేయబోయే క్రమంలో కారును ఢీ కొనింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ డ్రైవర్ కార్తీక్ పరారీలో ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కేబుల్ చోరీకి పాల్పడిందెవరు..?

తాడిపత్రి: మండలంలోని బొందలదిన్నె చెక్‌పోస్టు వద్ద అక్రమంగా ఆటోలో విద్యుత్ కేబుల్‌ను తరలిస్తూ గురువారం రూరల్ పోలీసు సిబ్బందికి పట్టుబడిన ఆటోపై రూరల్ పోలీసులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గురువారం మధ్యాహ్నం విద్యుత్ కేబుల్‌తో ఓ ఆటో వైఎస్సార్ జిల్లా సరిహద్దు నుంచి వస్తుండగా తాడిపత్రి బార్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఆటోను రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కానీ ఆటో పట్టుబడిన విషయంపై పోలీసులు ఎవరూ నోరు మెదపకపోవడం విశేషం

ఓపెన ఎయిర్ జైల్లో మామాడి కాయల చోరీ

బుక్కరాయసముద్రం: మండలంలోని ఓపెన్ ఎయిర్ జైల్లో మామిడి కాయలు చోరీ అయిన సంఘటన గురువారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. ఓపెన్ ఎయిర్ జైల్లో ఉన్న పొలాన్ని నీలాంపల్లి కి చెందిన సాంబశివారెడ్డి అనే వ్యక్తి ఏడాదికి రూ.26 లక్షల ప్రకారం 10 ఏళ్లు జైలు అధికారుల నుంచి లీజుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఈ తోటలో ఆరుగురు మామిడి కాయలు చోరీ చేయడానికి రాగా వారిలో ఒకరిని తోటకు సంబంధించిన కాపలా మనుషులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన వారిపై విచారణ చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

పెద్దవడుగూరు: ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలను పాటించాలని ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, యాడికి సీఐ రోషన్, ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.